క్లుప్తంగా

నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌గా సుదర్శన్ పటేల్



చెన్నారావుపేట: సమాచార హక్కు పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌గా మండలంలోని ఖాదర్‌పేటకు చెందిన కూస సుదర్శన్ పటేల్‌ను నియమించినట్లు జాతీయ కార్యదర్శి ఏటీ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు శనివారం నియామకపత్రం అందించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరెందర్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు సాదబోయిన రాజు, మల్లెపాక నాగరాజు, రాము పటేల్‌లు ఉన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి



వర్ధన్నపేట: పట్టణంలో ప్రజలు ఇంటి, నల్లా పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని, పన్నులు నూటికి నూరు శాతం వసూలు చేయాలని వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్ ఇ.జోనా అన్నారు. శనివారం పట్టణంలో పలు వార్డులు సందర్శించి సిబ్బందితో కలిసి ఇళ్ల పన్నులను వసూలు చేశారు. ఈ సందర్భంగా జోనా మాట్లాడుతూ పన్నులు ప్రజలు సకాలంలో చెల్లిస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మేనేజర్ కిరణ్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

గురుకులాల కార్యదర్శిని మార్చడం హర్షణీయం

నర్సంపేట రూరల్ : మహాత్మజ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి మల్లయ్య బట్టు మార్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ వెల్ఫేర్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై జిల్లా అధికారులతో పాటు గురుకుల కార్యదర్శి సైతం పర్యవేక్షణ లోపించడంతో విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. గురుకుల బోర్డు రాష్ట్ర అధికారుల నిర్లక్ష్యంతో అర్హత సాధించి ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. మల్లయ్యను తొలగించి సైదులును నియమించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, సాయి, బన్నీ, సాయి, అరుణ్ ప్రసాద్, రఘు, శ్రీధర్, పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి



పర్వతగిరి: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చి మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రైతు ఉద్యమంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 14న రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐకెఎస్ఎస్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ కోరారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ 2021లో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా మోదీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో దుబ్బర సురేందర్, శేషునాదు, కానుగుర్తి, ఉపేందర్ పాల్గొన్నారు.

గీసుకొండ సీఐగా పవన్‌కుమార్



గీసుకొండ: గీసుకొండ ఇన్‌స్పెక్టర్‌గా ఎల్.పవన్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన వరంగల్ నగరంలోని ఇంతెజార్ గంజ్ పోలీస్‌స్టేషన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఇన్‌స్పెక్టర్ బాబూలాల్ బదిలీ అయిన విషయం తెలిసిందే.

రేపు వాహనాల వేలం

నర్సంపేట రూరల్: నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 11న బహిరంగ వేలంను జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నాగేందర్‌రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 9 గంటల వరకు హాజరుకావాలని సూచించారు. వివరాకు ఎక్సైజ్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

అందని పాల బిల్లులు

- రెండు నెలలుగా ఎదురుచూపులు
- సుమారు రూ.12 లక్షలు పెండింగ్
- ఆర్థిక ఇబ్బందుల్లో పాడి రైతులు



నెక్కొండ మండలం గుండ్రపల్లిలోని డెయిరీ ఫామ్

నెక్కొండ : గత రెండు నెలలుగా పాలబిల్లులు రాకపోవడంతో మండల పాడి రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులు లేక పశువులకు దాణా కూడా వేయలేకపోతున్నామని వాపోతున్నారు. వరంగల్ జిల్లా సంగెం మండలం కేంద్రంలోని బీఎంసీ (విజయ డెయిరీ) నిర్వాకంతో పడరాని పాట్లు పడుతున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. నెక్కొండ మండలంలో సుమారు 200 మంది పాడి రైతులు ఉన్నారు. మండలం నుంచి రైతులు ప్రతి రోజు దాదాపు 500 లీటర్ల పాలను విజయ డెయిరీకి విక్రయిస్తున్నారు. నెలకు రెండు పర్యాయాలు రైతులకు పాలకేంద్రం వారు డబ్బులు చెల్లిస్తున్నా రు. మండల పాడి రైతులకు 15 రోజులకు సుమారు రూ. 3 లక్షలు చెల్లించించాల్సి ఉంది. అయితే గత రెండు నెలలుగా రూ.12 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లులు ఇవ్వకపోవడంతో రైతన్నలు లబిదిబోమంటున్నారు. వ్యవసాయానికి అనుసంధానంగా రైతులు పశుపోషణకు నిర్వహిస్తున్నారు. పాడి రైతులకు లీటరుకు రూ.4 ప్రోత్సాహకం ఇవ్వాల్సి ఉండగా నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రైవేట్ పాలకేంద్రాల కన్నా లీటరుకు అధికంగా ప్రభుత్వ ప్రోత్సాహకం చెల్లిస్తోంది. దీంతో రైతులు అధిక చెల్లింపులు జరుగుతుందనే ఆశతో పాడి రైతులు విజయ డెయిరీలో పాలు విక్రయిస్తున్నారు. ప్రోత్సాహకం అటుంచి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రావడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ. 30 వేలు ఇవ్వాలి



ప్రతిరోజు 30 లీటర్ల పాలు పోస్తాను. నాకు 45 రోజుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పశువులకు దా ణాకు డబ్బులు లేవు. ప్రభుత్వం లీటరుకు రూ.4 అధి కంగా ఇస్తామన్నారు. కానీ అది ఆచరణకు నోచుకోలేదు. పాడి రైతులకు ఉచిత విద్యుత్‌నందించాలి.

– బోళ్ల సందీప్, పాడి రైతు, గుండ్రపల్లి

కాంగ్రెస్ ఇచ్చిన హామీ నెరవేర్చాలి



కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మా టకు కట్టుబడి ఉండాలి. అధికారంలోకి వస్తే రూ. 5 చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న లీటరుకు రూ.4 ప్రోత్సాహకాన్ని తక్షణమే చెల్లించాలి. పాడి పశువులకు ఇన్సూరెన్స్ పథకం వర్తింప జేయాలి.

– కాసర్ల భరత్ పాడి రైతు, గుండ్రపల్లి

మహిళా సమానత్వ సాధనకు పోరాడుదాం



సమావేశంలో మాట్లాడుతున్న కాసు మాధవి

నర్సంపేట: మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా, మహిళ సమానత్వ సాధనకై పోరాడుదామని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈ రోజు మహిళా దినత్సోవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాల్లో పురుషులతో పోటీ పడుతూ రాణిస్తూ అందరికి ఆదర్శంగా ఉంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, బి.లక్ష్మి, యాకలక్ష్మి, సీఐటీయూ జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, డీవైఎఫ్ఐ నాయకులు కలకోట అనిల్, విజయం కేరి, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మెపా' రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట : హైదరాబాద్ కోటి బీసీసీఈ భవన్ (బీసీ భవన్)లో ఆదివారం ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ రాష్ట్ర యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అధ్యక్షతన నిర్వహించనున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ తెలిపారు. పట్టణంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు హాజరై నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. విద్య, ఉద్యోగ సాధికారత కోసం పనిచేస్తున్న మెపా రానున్న కాలంలో ముదిరాజ్ రిజర్వేషన్ కోసం ఐక్య కార్యాచరణ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి, పిట్టల కుమార్, నాగేష్, పెండ్యాల మధు, అశోక్, దుగ్గొండి, నెక్కొండ, చెన్నారావుపేట అధ్యక్షులు శోభన్, రమేష్, వెంకటేశ్వర్లు, దుగ్గొండి ప్రధాన కార్యదర్శి మోహన్, ఓరుగంటి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చెన్నారావుపేట : ఆర్థికసాయం అందజేస్తున్న యూత్ నాయకులు



గీసుకొండ : మనుగొండలో ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట: మండలంలోని జల్లీ గ్రామానికి చెందిన రహీంపాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ముబారక్ మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి రూ. 30 వేల ఆ ర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో యూత్ అధ్యక్షుడు మహ్మద్ నజీమోద్దిన్, ఉపాధ్యక్షులు మహ్మద్ రఫీ,కార్యదర్శి మైసుభన్, సభ్యులు పాల్గొన్నారు.

గీసుకొండ: మండలంలోని మనుగొండకు చెందిన గుండాల స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే నల్ల సరోజన అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చి కిత్స పొందుతోంది. శనివారం వీరి కుటుంబాలకు మనుగొండకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు, సమాజ సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ. 5 సాయాన్ని కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి, కొమ్ము శ్రీకాంత్, కందికొండ రాజు, మాదాసి రాంబాబుల ద్వారా బాధిత కుటుంబాలకు అందజేశారు.

మహిళలకు వన్‌కే రన్



చెన్నారావుపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని పత్తినాయక్ తండాలో నెహ్రూ యువ కేంద్రియ ఆధ్వర్యంలో డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతాల అన్వేష్ ఆదేశాల మేరకు శనివారం నారీ శక్తి ప్రోగ్రాం నిర్వహించారు. ఈ మేరకు మహిళలతో వన్ కే రన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కో ఆర్డినేటర్ జాటోతు వినోద్ మాట్లాడుతూ మహిళలకు గౌరవం పెచడం కోసం, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో బానోతు మోహన్, శ్రీనివాస్, జాటోతు వెంకన్న, నాగరాజు, నర్సింహ, తదితరులు ఉన్నారు.

కనుల పండువగా శివరాత్రి వేడుకలు



చెన్నారావుపేట: ఎల్లాయగూడెంలో శివపార్వతుల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

నల్లబెల్లి: మహాశివరాత్రిని పురస్కరించుకొని నల్లబెల్లి, గుండ్లపహాడ్ రాజరాజేశ్వరస్వామి దేవాలయాల్లో శుక్రవారం రాత్రి లిగోద్భవ సమయంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, రా జకోటయ్య శర్మ, అర్చకులు రాంప్రసాద్ స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేకాలను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ఘనంగా శివపార్వతుల కల్యాణం


చెన్నారావుపేట: మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని స్థానిక శ్రీ సిద్ధేశ్వరాలయం, ఎల్లాయగూడెంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వీరబ్రహ్మేంద్రస్వామి బుర్ర కథను చెప్పించారు. అర్చకులు బీఎం శాస్త్రీ, సాయి శాస్త్రీ, గణేష్ శాస్త్రీలు మంత్రోచ్చరణల మధ్య కల్యాణ వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో సంఘ అధ్యక్షుడు మంచోజు పెద్ద వెంకన్న, శ్రీమన్నారాయణ, తదితరులు ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు



రాయపర్తి: తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో తాగునీటి బోరుబావి వద్ద లీకేజీలు ఉండడంతో మరమ్మతు పనులు చేయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు వేసవిని దృష్టిలో ఉంచుకొని లీకేజీలను రిపేర్ చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పాశం నరోత్తమ్‌రెడ్డి, గుడి రామచంద్రారెడ్డి, జినుగు సోమిరెడ్డి, పారుపల్లి మధుసూదన్‌రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బంది పెడితే ఉపేక్షించం : రేవూరి



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల : పదవులను అడ్డుపెట్టుకొని ప్రజలను ఇబ్బంది పెడితే ఏ స్థాయి నాయకులనైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పరకాల నియోజకవర్గంలో 20 వేల ఓట్ల మెజారిటీ వచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పరకాల పట్టణ, పరకాల, నడికూడ, ఆత్మకూరు మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పెరిగిన ఆదరణ చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, కౌన్సిలర్ జయమ్మ, పరకాల మండల, పట్టణ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దమ్ముంటే పదవులకు రాజీనామా చేయాలి

ఐనవోలు : బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి ముందుగా పదవులకు రాజీనామా చేసి పార్టీ నుంచి వెళ్లిపోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. టీడీపీలో రాజకీయ నిరుద్యోగిగా ఉండి అస్తిత్వాన్ని కోల్పోయే స్థితిలో మార్నేని ఉండగా బీఆర్ఎస్ పార్టీ, అరూరి రమేష్ ఆదరించి గుర్తింపునిచ్చిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. డీసీసీబీ పదవి కట్టబెట్టి, ఆయన సతీమణిని ఎంపీపీ చేసిన బీఆర్ఎస్‌ను వీడటం సరికాదన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అరూరికి వ్యతిరేకంగా ప్రచారం చేసి పార్టీకి తీవ్ర నష్టం చేశారని ఆరోపించారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు సృష్టించి నాయకులు, కార్యకర్తల మధ్య గొడవలు సృష్టించారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మార్నేని దంపతులు పార్టీని వీడడంతో సంబురాలు చేసుకున్నారు.

రవన్న ఆశయాలు కొనసాగిద్దాం



నర్సంపేట : సమావేశంలో మాట్లాడుతున్న సూరి



చెన్నారావుపేట: నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట: భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్మరణీయుడు రాయల రవన్న ఆశయాలను కొనసాగించాలని సీపీఐ మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. పట్టణంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రాయల రవన్న 8వ వర్ధంతి శనివారం అడ్డూరి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రవన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, మైదం పాణి, జవహర్‌లాల్, మనోహర్, సుధాకర్, జావీద్, రాజేందర్, భద్రాచారి, సలీం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: రవన్న ఆశయ సాధన కోసం పోరాటాలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథ) చెన్నారావుపేట, నెక్కొండ సంయుక్త మండలాల కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం రవన్న వర్ధంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు జవహర్‌లాల్, మనోహరాచారి, రాజేందర్, శేఖర్, అల్లం నారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలను తరలించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజమౌళి

నర్సంపేట: మండలంలోని మాధన్నపేట పెద్ద చెరువులోకి గోదావరి జలాలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం జిల్లా నాయకుడు కొశెట్టి సదానందం డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధన్నపేట పెద్దచెరువు కింద పెద్ద కాలువ తైబందీ సుమారు 900 ఎకరాలు పంటకు నీరు అందించడానికి తైబందీ ఖరారు కాగా రైతులు నాట్లు వేశారని తెలిపారు. కానీ ఇప్పుడు తీరా చూస్తే మాధన్నపేట పెద్ద చెరువులో నీరు రోజురోజుకు అడుగంటుతుందని, మరికొద్ది రోజుల్లోనే పెద్ద తూముకు నీరందే అవకాశం లేదన్నారు. ఇప్పటికే రైతులు అప్పులు తెచ్చి దాదాపు 80 శాతం పెట్టుబడి పెట్టారని, నదీ జలాలు చెరువులోకి రాకుంటే పంటలు ఎండిపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ చూపి నది జలాలను చెరువులోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ), రైతు సంఘం ప్రజా సంఘాల నాయకులు అనుమాల రమేష్, కలకోట్ల యాదగిరి, మార్త నాగరాజు, సుధా, రాజేందర్, కొశెట్టి శ్రీనివాస్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెరువుకొమ్ము తండాలో అగ్నిప్రమాదం

- పూరి గుడిసెలు దగ్ధం
- సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్సై, తహసీల్దార్, ఎంపీడీఓ



దగ్ధమైన పూరిళ్లను పరిశీలిస్తున్న ఎస్సై వెంకన్న



బాధితులకు బట్టలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్

పర్వతగిరి: మండలంలోని చెరువుకొమ్ము తండాలో జరిగిన అగ్ని ప్రమాదంలో పూరి గుడిసెలు దగ్ధమైన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై వెంకన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చెరువుకొమ్ముతండాకు చెందిన ధరావత్ ధర్మ నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్నాడు. ఈ క్రమంలో పక్కనే పూరిగుడిసె వేసుకొని నివాసం ఉంటున్నాడు. దీంతో శనివారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం జరుగగా ధరావత్ ధర్మ, ధరావత్ ఇజ, ధరావత్ శ్రీను ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, సామగ్రి, బట్టలు, విలువైన కాగితాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై వెంకన్న, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ సాయం కింద నిత్యావసర వస్తువులు అందజేస్తామని, ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ తెలిపారు. వీరి వెంట ఆర్ఐ భారతి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ...

పూరిళ్లు దగ్ధమైన బాధితులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి మనోధైర్యం కల్పించి బాధితులకు బట్టలు పంపిణీ చేశారు. పరామర్శించిన వారిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బావుసింగ్, మోహన్‌నాయక్, జూలపల్లి గంగాధర్‌రావు, దొనికి కొమురయ్య, సురేందర్ రావు, శంకర్, కనకరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అమీనాబాద్‌లో గృహజ్యోతి ప్రారంభం



జీరో బిల్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రమేష్

చెన్నారావుపేట: మండలంలోని అమీనాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీరో బిల్లును కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బండి హరిష్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, ఊరుకొండ లింగస్వామి, దయ్యాల లింగమూర్తి, లలితశంకర్, చీర అశోక్, మేడి హైమా, సుధాకర్, సొసైటీ డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి, రవికుమార్, రాజుకుమార్, తదితరులు ఉన్నారు.

అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

గూడూరు: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బ్రహ్మరథం పడతారని కాంగ్రెస్ జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మురళీనాయక్ ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు రానున్న ఎన్నికల్లో మాట తప్పని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధుగౌడ్, ఎడ్ల నరేష్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలునాయక్, చంటి స్వామి, రాసమల్ల యాకయ్య పాల్గొన్నారు